The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper in H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరిన ఎడల వెలకు పరిమితి లేదు.

HYDERABAD, (Dn.) MONDAY 30-10-33

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౫ శ్రీముఖనామసం॥ కార్తీక శు॥ ౧౨ సోమవారము ౨౫-౧-౧౩౪౩ ఫ { సంచిక ౮౫

హరిజనులు, ఖాది

గాంధి మహాత్ముడు

ఖాదీయనగా హరిజనుల అభిప్రాయ మిట్టిది [...]ను విషయమున కొద్దిగానైనను తెలిసినవారు చాలాతక్కువమంది. సాధారణమైన నేత హరిజ[...]కుతప్ప తదితరులకు తెలియదని చెప్పవచ్చు[...] యంత్రములచే నూలువడుకుటయు, నేయుట[...]ము అనేకులకు హరిజనులకు జీవనాధారము లేకుం[డ] చేసినను వారిలో వేలకొలదిమంది ఇప్పటికిని నేతవలన బ్రతుకుచున్నారు. అయినను ఒక మి[...]త్రుడు ఇట్లు వాదించుచున్నాడు. "ప్రశంసించుచున్న పరిశ్రమను జీవముతో నుంచుటచే ప్రయోజనమేమి? దానికిబదులు వారికి అభివృద్ధిజెందుచున్న వృత్తిని ఈయరాదా? మీరు ఇతరవిధముల వారిని ఉద్ధరించుటకు అన్నివిధముల సాధనముల నుపయోగించుచున్నపుడు వారిని ప్రాతవృత్తులయందు ఉంచవలయునని నిర్బంధించు తలపు మీకుండరాదని నానమ్మకము."

హరిజనులకు ఇంకొక ఎక్కువ లాభకరమైన వృత్తియందు పనిదొరకుట సాధ్యమైనపుడు గూడ వారు—హరిజనులే యననేల ఎవరుగాని—నూలువడకుటను స్వీకరింపవలసినదిగాని, నేతపరిశ్రమ గ్రహింపవలసినదిగాని, ఇట్టే మరియేయితర వృత్తినైనను అవలంబింపవలసినదిగాని నిర్బంధించు తలపు నాకులేదు. అయితే ఎంతమాత్రమునగా, యంత్రముల వలెనే చేతితో వడకుట, నేయుట—వీటినిగూర్చి నాకు నిరుత్సాహములేదు. చేతితో పత్తి విత్తనముల దీయుట, చేతితో ఏకులు చేయుట, చేతితో నూలువడకుట, చేతితో నేయుట—ఈవృత్తులకు అధమపక్షము ఇండియాలో [...]ంది కాలము రాగలదని నా సొంత వి

లక్షలకొలది జనులు కొంచెమైనను సుఖముతో జీవింపవలయునన్న మిల్లులు ఖాతాను ఇండియా వెలుపల సంపాదించుకొనవలసియుండును. పల్లెజనులు చేతితో నూలువడకియు, నేతనేసియు తమ కొద్దిఆదాయమును వృద్ధిజేసికొనుటకు ప్రోత్సహింపబడవలయును. ఈ లక్షలకొలది పల్లెజనులకు ఏటికంటె మంచిపని దొరకగలదని యూహించిన న. దేశీయ యంత్రాలయముల వలన దేశస్థుల అవసరములన్నియు తీరుటకు చాలా ఆలస్యము—అనేకతరములు అగును. అప్పటికైనను యంత్రవృత్తికి పెద్ద పెట్టుబడి అవసరమగుటయే గాక యంత్రములకన్న సాంకేతిక విషయములలో నేర్పరులను ఇతరదేశములను నమ్ముకొని యుండవలసి వచ్చును. మాంచెస్టరు నుండి విదేశీయ త్రములను, దేశీయ ప్రావీణ్యమును నమ్ముకొనియుండుటలో తప్పేమియు లేకున్నను, ఆచరణలో అందువలన యంత్రపరిశ్రమకు భయంకరమైన ఆటంకము ఏర్పడక తప్పదు. ఎంతకాలము ఈపరిశ్రమ వెలుపటి సాహాయ్యమును నమ్ముకొని యుండవలసి వచ్చునో అంతవరకు దానిని స్వదేశీయమైనదని చెప్పుట అసత్యమగును.

ఖాది పల్లెపరిశ్రమ కాబట్టి దానివిషయములో అట్లుగాక చాలాతక్కువ పెట్టుబడి చాలును. దాని ముట్లను పల్లెలలోనే చేయవచ్చును. నాటిని చేయుటకు నేర్పుగల దేశీయులకు కొఱతలేదు. అవసరమైనది ఒక్కటే. జనుల అభిప్రాయములు మార్పవలసి యున్నది. కాబట్టి ఇందుకు విరుద్ధముగా ఎంతోతప్పువాదములు చేసినను, మిల్లులు తయారుచేయుసరకు మొత్తముగూర్చి ఎన్నిగొప్ప లెక్కలను చూపినను ఇండియాలో ఖాదికి గొప్పభవిష్యత్తు కలదను నావిశ్వాసము సన్నగిలదు. మనము స్వేచ్ఛతోను నమ్మకముతోను చేయనిదానిని మనము పరిస్థితుల బలమువలన విధిలేక చేయవలసివచ్చును. ఇండియా బ్రతుకవలసి యున్నది, అనగా, అందలి లక్షలకొలది జనులకు జీవనము ఉండవలయును. వారిప్పుడు జీవనము లేకయున్నారను విషయమున అభిప్రాయభేదము లేదు. వారు ఉన్నారు, అంతమాత్రమే. లక్షలకొలది మందికి సగము ఉద్యోగముమాత్రమే ఉండి, ఎక్కువమంది పల్లెజీవితమును గడుపుచున్నను ఒక్కొక్కరికి రెండేసి ఎకరాలైనను లేనిచో శ్రమను తేలికచేయలేము. ఇండియాకు కావలసిన గుడ్డలన్నిటిని ఆవిరిచేగాని, విద్యుచ్ఛక్తిచేగాని, లేక మనుష్యశక్తి లేక ఇతరశక్తిచే గాని చక్రము నడిపించి తయారుచేయుటయన ఇండియాలో జనులలో నిరుద్యోగమును ఇప్పటికంటె ఎక్కువచేయుటయే అగును. కాబట్టి ఇండియాలో మిల్లుపరిశ్రమలను వృద్ధిచేయుటవలన లక్షలకొలది మంది నశింపగలరు. వారితోగూడ హరిజనులును—వారిప్పుడు మనసంఘములో అన్నిటికంటె క్రిందిమెట్టులో నుండుట మనకు సిగ్గుచేటు—నశింతురు. మంచిపరిశ్రమల పద్ధతులవలన ప్రతి అమెరికా వానికిని ౨౫ మంది బానిసలున్నారని అందురు. మనము అమెరికాను జూచి ప్రతిభారతీయునికిని ౨౫ మందికి బదులు ౫౦ మంది బానిసల నిచ్చినను, మన ౩౫ కోట్ల మనుష్యులలో ౩౦ కోట్లు హరికార్మికులైన సిద్ధపడవలెను, లేదా చంపబడవలెను. కొందరు ఉత్సాహవంతులగు దేశభక్తులు అట్టిపద్ధతిని నరకు[...]యుటయే గాక దానిని అవలంబించుటకు సిద్ధముగా నుండగలరని నాకు తెలియును. సుఖవంతులును, తృప్తులును, సంపన్నులును, ఆసామాన్యకము సాయుధులును గు భారతీయులు ౧ కోటియుండిన చాలును. నిరాయుధులై నడువనైనను శక్తిలేనివారు ౩౦ కోట్లైనను ఏమిప్రయోజనము? అనివారు చెప్పవచ్చును. ఆవేదాంతమునకు నేను చెప్పజవాబు ఏమియు లేదు. కారణమేమనగా నాకు హరిజనుల[...]ర్పిన విచారమెక్కువ. లక్షలకొలదిమంది గ్రామ

నాములకు అనుకూలముగా కాదా అని మాత్రమే నేనువిచారింతును భారతిలో అతిదరిద్రులగు వ్యక్తి క్షేమముపై నాక్షేమము ఆధారపడునట్లు మాత్రమే చేయగలను పొరుజీవింపగలిగినపుడు మాత్రమే జీవించియుండగోరెదను నాయాశయము నా మాన్యమైనది. సామాన్యమైనట్టి రాట్నపుచేయు మిదాటిపోలేను. ఆరాట్నమును నేను ఏదో ఒకపో యిన అచటికే మోసపోనివోలకు జూనిరి నేను పకష్టముగానిలేక తయారుచేసికొనగలను ఈసం దర్భమున నామిత్రుడొకడు ఈక్రింద ప్రకటింప బడు వ్యాసమును నాకంపినాను

కొన్ని పత్రికములలో నిరుద్యోగమునకు ఉపశాంతి గల్పించుటకు నాజీయమానవుని పనిలేకుండ ఎయ్యు యంత్రముల నుపయోగింపరాదంటయాజ్ఞాపించినారు ఈనిషేధమును విమ ర్శించుచు మాంచెస్టరు గార్డియను పత్రిక యిట్లు చెప్పుచున్నది నిరుద్యోగసమస్యను వృద్ధిచేయుటలో యంత్రములవలని ఫలిత ములనుగూర్చి వాదప్రతివాదములు ఎక్కువగా జరిగినవి అయి తే ఇవ్వాన ప్రయత్నములవలన తెలివదానివి అచరించు నిర్ణయ యంత్రముల నుపయోగింపకుండ అగ్రనిషేధము నాజీయచేయ వలసివచ్చెను జర్మనిలో మనుష్యునియొక్క అవసరములేనిపద్ధతి యొక్క ఆశ్చర్యజనకమును చూపవలసినదని ప్రపంచమునకు చాటి చెప్పినట్టు తాత్పర్యమే జరిగినది. [illegible] యంత్ర మును ఉపయోగింపరాదని [illegible] యజమాను లను తక్కువగా [illegible] వినిపించిరి [illegible] పీస్వరమకొనసాగింపవలె నిర్బంధించిరిగాని యంత్రముతో పోలాడుటకు పట్టుబట్టియున్నది [illegible] యంత్రము నా నమందు చెతితాల్ము యము చెప్పుటనెడు యంత్రపు [illegible] [illegible] జీవనము [illegible] గాంధిగారు [illegible] యంత్రములకు జర్మనీనిషేధిత [illegible] పరిశ్రమలనైను చేయుటను పని చాలాసరిపోవుచున్నది ”

జర్మనీయొక్క గతి మధ్యయుగమునాటి ది అగుచో, దాని ఆర్థిక భావములుకూడ మధ్య యుగపువి కాగూడనందుకు కారణమేదిగానిలేదు అని గార్డియనుపత్రిక తనవిమర్శను ముగించుచు న్నది ఈవిమర్శలకు జవాబిచ్చుచు గార్డియనుప త్రికలో ఒకవిలేఖకుడిట్లు వ్రాయుచున్నాడు

ఉత్పత్తిని తగ్గించి సరకంతయు ఉపయోగింపబడగల దెట్లనిని చెప్పుటకు వేలువేలు విధముల యత్నించు హిట్లరు గారును, గాంధిగారును, తదితరులును మధ్యకాలపు పద్ధతుల నుసరించుటకు పట్టుబట్టెదరు అయితే చెరసను హీనమై నవిగాను మొదటునిగానికావు వాటిని అభివృద్ధికళ ప్రతిష్ఠా రంభ పాఠశాలయందును, సెకండరీ పాఠశాలయందును నే ర్పుచున .. ..వీనముగాను ఆప్రాచీన సంప్రదాయముగాను కనుము సాధనముంచె నిరుద్యోగము తగినంత కాలములోపల తొలగించబడును గాని ముఖ్యముగా ఉత్పత్తిని యుద్ధ పరిశ్రమలు [illegible] మారిన [illegible] యుద్ధముల తోను [illegible] చేసినను [illegible] శాంతమందియొక్క మాత్రమే [illegible] సామర్థ్యముయొక్క కూడ సంపత్తుల్నియము నభివృద్ధిచేయును నంతకాలము అదినే యనియు సోధించుటయే. అయితే ఆర్థికవ్యవహారము అధికముగా స్వా తంత్ర్యముకలిగిన పాశ్చాత్యదేశములలో [illegible] నిరు ద్యోగసమస్యను లక్షలకొలదిమంది వస్తుండి భద్రుపరిచిను ప్రా మాణ్యమునుపడిన [illegible] చేయుటి ఆగ్రహమున్నది, మనుష్యునికొఱకు యంత్రము, తద్విపరీతము గాదు దానిని ప్రజల క్షేమమునకు లొంగియుండునట్లు చేయవలెను వారికి యజమానినిగా చేయరాదు ”

జర్మనీలో పల్లెపరిశ్రమలను కత్తిచూపి బెదరించి బలవంతముగా [illegible] వుద్ధరింపు మన్నారలు విషయము యిక్కడ అనవసరము ఇక్కడ అవసరమైన దేదనగా అత్యధికమైన సాంకేతిక నైపుణ్యమును చూపినట్టియు పరిశ్రమాభివృద్ధి విషయమున చాలముందున్నట్టియు నదేశములలో చేసినదియు అగు దేశముతన భయంకరమగు నిరుద్యోగ సమస్యను పరిష్కరిం చుటకై తిరిగి గ్రామపరిశ్రమలను అవలంబించుట కుయత్నించు చున్నది.

భారతీయాయుర్వేదాఙ్గ

ప్రసవతన్త్రము

గర్భిణీ నియమములు

సూ॥ గర్భిణీ ప్రథమదివసాత్ ప్రభృతి నిత్యం ప్రహృష్టా శుచ్యలఙ్కృతా శుక్లవసనా శాన్తి మఙ్గళ దేవతా బ్రాహ్మణ గురుపరా చ భవేత్ ॥ సు॥ శా॥

గర్భిణి గర్భమును ధరించిన దినము మొదలుకొని యెల్లపుడు సంతోషము శుచి అలంకారకాద్యలఙ్కారము తెల్లని వస్త్రములను ధరించుట శాంతికరమైనట్టి యు శుభగర్భకరము లైనట్టియునగు కార్యములందాసక్తియు దేవతలు బ్రహ్మణులు గురువులు వీరియందు భక్తి కలిగినదియునై యుండవలయును, గర్భవాంఛయైనట్లు సూక్తి చేయుటకుతగిన లక్షణములు,

సూ॥ పక్వో [illegible] గంభ [illegible] ప్రమోగాని పిపాసా సక్తిపదనం శుక్రశోణితయోః [illegible] సు॥ శా॥

ఆహారము బదులు [illegible] బలములేకుండుట శుక్రశోణి తములు [illegible] యోనిప్పుండుట కొంచెము పాకన [illegible] యును [illegible] గర్భముద్రకి చనతోడనే స్త్రీకగులుగును.

సూ॥ [illegible] కృతహీనగాత్రాణి [illegible] గర్భగురుకాణి పరిహరేత్ ఉత్క్రోజనయాశ్చ [illegible] వృషి [illegible] చార్మింనో పథు [illegible] బహిర్ప్రక్రమణం శూన్యాగార [illegible] ప్రదక్షయా [illegible] [illegible] పరిహరేత్ యానిచ గర్భం వ్యాపాదయన్తి [illegible] తైలాభ్యఙ్గోత్సాదనాదీని [illegible] వచాయామ [illegible] [illegible] [illegible] సంబాధం [illegible] [illegible] [illegible] భోజయేత్ సామాన్యమేతదా ప్రసవాత్

[illegible] వికృతరూపము హీనము (నిచులు) [illegible] శరీరము స్పృశించ కుండుట [illegible] భయంకరపదార్థదర్శనము వినని మాటల చిత్తము వ్యాకు లముచేయు కథలు [illegible] ఎండిపెడ [illegible] (వడ్డిడి) [illegible] [illegible] భుజించకుండుట [illegible] సంచరించుట పాడుపడిన గృ హము [illegible] [illegible] [illegible] (రాగి మట్టి మొదలగునవి) క్రోధము భయము [illegible] కలిగించుభావములను పెద్దగ మాటలా డుట వీటిని [illegible] గర్భమునకు అపదను కలిగించునవులు [illegible] [illegible] [illegible] [illegible] కాయాసకరమైన పనులు గర్భిణిస్త్రీ [illegible] కలుగజేయు సంకటము [illegible] [illegible] గర్భిణికి [illegible] మధ్యమైన మెత్తలు పాలీసు మొదలగునవి [illegible] [illegible] మిక్కిలి [illegible] ఆసనములును శయనము [illegible] [illegible] యముగను ద్రవముగను మధురముగను స్నిగ్ధముగ అగ్నిదీప్తిని జేయు పదార్థములు [illegible] [illegible] [illegible] సేవింపజేయవలయును ఈచెప్పిన నియ మములను ప్రసవపర్యంతము [illegible]

ఇట్టి సదాచరణముచే గర్భమునకు [illegible] [illegible] కాలములో ప్రసవించుటయు శిశువుసరియగు అవయవపూర్తితో నుండుటయు కలుగును గర్భమునకు వికలాఙ్గతయు హానియు కలుగజేయు పను లుపైన వివరింపబడినవి

సూ॥ [illegible] [illegible] సేవిన్యా [illegible] వేగాను [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] ప్రదేశము [illegible] కడవలు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వేడిగా [illegible] పదార్థములను [illegible] ఆకాలములో [illegible] [illegible] [illegible] సంభవించును

సూ॥ అభిఘాత [illegible] [illegible] [illegible] ప్రపతత్యకాలే

గర్భమునకు [illegible] గర్భమును [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గర్భపాతమగును

సూ॥ [illegible] పునర్గర్భస్య [illegible] నాడీకంఠము [illegible]

[illegible] [illegible] గర్భమును [illegible] [illegible] [illegible] [illegible]

సూ॥ [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] గర్భిణీ [illegible] [illegible] [illegible] గర్భిణి స్త్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

శ్లో॥ ఇన్ద్రియార్థాం [illegible] [illegible] గర్భిణీ
గర్భబాధ [illegible] [illegible]
[illegible] పుత్రం జనయేత్ [illegible]
[illegible] గర్భే [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible] — సు॥

పల్లెటూరి ప్రజల నివేదనము

ప్రభువుగారి సాల్గిరా జులూసు

(ఒక విలేఖరి)

అలంపూరు ౨౦ అబాన్ ౧౩౪౩ —

మాపూరున ఈ నెల ౧౩వ తేదీ శ్రీ ఘనత చెందిన మహాప్రభువుగారి జన్మదినోత్సవము బహు ఆనందముగ జరిగిన దని తెలుపుటకు నేనెంతయు సంతసించుచున్నాను. ఆనాటి ఉదయము ఇక్కడి సర్కారీమిడ్ల్ స్కూలు మైదానమున గ్రామ ముఖ్యజనము ఉద్యోగస్థులుకూడి రాయల్ శాల్యూటు సంపాదించిరి అటుపిమ్మట ఉత్సవము మసీదు మందిరములందు ప్రార్థనలు జరిపినది బీదలకు బట్టలు ధాన్యము పంచిపెట్టబడెను సాయంకాలమున పిల్లలకు పెద్దలకు ఫలహారము జరిగినపిమ్మట చక్కగ అమర్చు డిన యొక విశాలదేరాయందు పెద్దలు అధికారులు ఉపాధ్యాయులు, బాలుర అందరును ఒక్కచోటగూడి సభజరిపిరి. ఆది పిల్లల దైవప్రార్థన గానములతో ప్రారంభమైనది తరువాత ప్రొఫెసరు బుగ్గా వీ మియాగారు ఉర్దూలో హుమాయునిగురించి ముచ్చటించిరి. మార్కండేశ్వరరావుగారను బడిపంతులుగారు చక్కని తెలుగులో సర్వజనవిదితముగ హుమాయున్ గారి సుగుణసంపత్తి వారిరాజ్యాంగ సంస్కరణములు వారు కలుగజేసిన మేళ్లనుగూర్చి నుడివిరి తరువాతను గ్రామము చిన్నదైయున్నప్పటికిని రాఘవేంద్రరావు జడ్జ్ అనే ఒకగొప్ప ఉద్యోగిగారికి నివాసముగుటవలనను, అప్పుడప్పుడు ఇట్టి తరుణములందు వారు తమ రచనలను వినిపించు అలవాటుకలుగుటవలన ఈ సమయమునకూడా శ్రవణానందములగు పద్యములను రచించి చదివిరి వారివెనుక ఈవూరి సర్కారీ డాక్టరుగారైన పి. యస్. బిందూగారు రాజుగారు వారిసర్కారీ యుద్యోగస్థులకు వారిప్రభుత్వమున కలుగజేసిన సౌకర్యములను గురించిచెప్పి, ఇంగ్లీషున కొన్ని పద్యములనుగూడా వ్రాసి చదివిరి అటుతరువాత మీర్ అజీజుల్లా ముసిఫ్ గారు చక్కని శైలితో మన ప్రభువుగారు తన ప్రజాభివృద్ధికై యెంత శ్రద్ధవహించిరో దానిని గురించియు, దేశకాల పరిస్థితులననుసరించి వారు మనకుతగినట్లుగ ఏయేమి ఏర్పాటులను చేయుచున్నారో విశదీకరించి ప్రజలును, సర్కారీ యుద్యోగస్థులును అన్యోన్యముగ మెలగి దేశాభివృద్ధికై ప్రయత్నము సర్వదా సలుపుచుండవలెనని ఉత్సాహపూరితములగు పలుకులతో హెచ్చరించిరి

వ్యాఖ్యానములు పూర్తికాగానే ఇబ్రహీం అలీఖాన్ తహశీల్దారుగారి యాధిపత్యమున పిల్లలకు పెద్దలకుకూడ బహుమతులు ఇవ్వబడెను. ఇంతకు చెప్పవలసిన యొకమాట ఏమనగా ఈకార్యసిద్ధి కంతకును కారణము ఇక్కడి సర్కారీ యుద్యోగస్థుల మిత్రత్వము ఏక హృదయానురాగము

కడపట శ్రీకృష్ణమాచార్యులు బి ఏ హెడ్మాస్టరుగారు అందరకును వందనములు సమర్పించుచు శ్రీ శ్రీ శ్రీ నైజాము యువరాజాగార్కి కుమారరత్నము కలిగినందువల్ల కలిగిన మహానందముకూడ ఈ సాలగిరాయందు మిశ్రమైనదని తెలియజేసిరి. పిదప బడిముందరను తడితర ప్రభుత్వగృహములముందును ప్రజల యిండ్లదగ్గరను దీపోత్సవము జరుపబడెను తర్వాత అతిథులను, టీ, ఫలములచే సత్కరించిరి. ఇట్లు ఈ మహోత్సవము జయముగాంచెను.

భగవంతుని సహాయమా!

మధిర తాలూకాలోచేరిన తల్లాడ గ్రామములో సుర్కాల జగన్నాధరావు అను నామధేయముగల పటువారీగారు గలరు. వీరు వీరియర్ధాంగియును వీరరాఘవ స్వామియందు భక్తిశ్రద్ధలు గలిగియుండిరి. వీరికి సంతానప్రాప్తి లేక ఖమ్మంమెట్టు తాలూకాలో చేరిన కొమందుల అను గ్రామమున వీరరాఘవస్వామివారి సన్నిధిలోనికి పోయి ఏకాంతముగ అచ్చట మిత్రులతో బంధుమిత్రులతో దాదాపు ఒకసంవత్సరము కాపురముచేసి బంధువులకు ఆరోగ్యములను సంతానప్రాప్తి మున్నగువరములను పొంది యానందముపొంది గృహప్రవేశమును చేసిరి. అప్పటినుండి వీరికి రాబను కష్టనష్టములను భగవంతుని కరీంనగరులైన ప్రతి విషయమును ఎమంగ జేయుచు వాటిని నివారించుచున్నారు. మరియు స్వామివారి వరప్రసాదమున పుత్రోత్సవము గని వీరరాఘవస్వామి నామధేయంబిడి కాలము గడుపుచుండిరి మరియు పిల్లవానికి ఏకారతకలిగినను భగవంతుడు అకారితను పరిహరించుచుండెను మరియు వింకా కొన్ని విదకలనములుగూడా ప్రత్యక్షముగా పీక్రింది వాటిని దీపావళి పండుగ దివసమున గనపరచెను

౧. పిల్లవానికి తిమబరదేయుల నిమిత్తము కలుండే మున్నగునవి పూజా పళ్లెములందుంచబడుట.

౨. పిల్లవాని అలంకారమునకై కొన్ని విల్వువస్త్రములను, పచ్చిమూపుల విస్తరిలో అమర్చి గృహమునందు గనపరుచుట

౩. తల్లిదండ్రాములను పుత్రుడనను పండుగ వస్త్రములకొరకై కొంత రొఖ్ఖమును వీరు యారాధన జేయుసమయమున గృహమునందు పెట్టబడుట

౪ భక్తరాలుఆయిన వీరి యర్ధాంగిని భగవంతుడు కష్టపెందరజేయు విష్ణులేక గాబోలు పాపము తినేవంటకము విస్తరులయందు ఆమర్చి సిద్ధముగా వుంచుట

౫ మరియు నొకనాడు తమదాంట పాడిలేదని సంగతి ఆ పరాత్పరుడు గ్రహించినవాడయి నొకబుడ్డిచెంబుతో క్షీరములును కొన్ని క్షీరములచే పాయసము సిద్ధరచి తమభక్తులకుమాత్రమే నొసంగుట.

ఈ విధముగా ఏకారతయులేకుండా సర్వేశ్వరుడు వారలను కాపాడుచుండెను.

మరియు మేము చూచినంతవరకు ఇటువంటి మహాత్మ్యము ఎచ్చటను గాంచియుండలేదు

తల్లాడ ౧౫-౧-౪౩ } ఇట్లు కె రామశాస్త్రి అగ్రహారి

శ్రీరామ నవరాత్ర దీక్ష

(ఒక విలేఖరి)

యాదవరం ౧౮-౧-౪౩ ఫ —

శ్రీరామ భజనమందిరమున బ్ర గొట్టిముక్కల శ్రీకృష్ణపరబ్రహ్మం ఉపాధ్యాయులవారు పాలుపిత్తాహారములతో నవరాత్రములు దీక్షబూని రాత్రి గం ॥ ౯ ల వరకు పురాణకాలక్షేపముజేసి దీక్ష విసర్జించిరి మరియు పా॥ గుర్తి పట్వారి మహాజనులు తుంగతుర్తి రామయ్య కొర్యదర్శి మొదలగువారునుండి భజనలుజేసి వైదిక పాఠశాల విద్యార్థులకొరకు మహాజనులవలన ప్రోత్సాహము చేయబడెను మహాత్ములను విచిత్రముగా నుండెనో ప్రకారముల ప్రతినివారము విచ్చేయుగలారులను నుడివిరి తదనంతరం షోడశోపచారముల పూజగావించి జయజయధ్వనులతో హారతియిచ్చి స్వీయముగా ఫలహారము అందరికినొసంగి భగవత్ప్రార్థనతో సభ ముగిసెను

కొట్టం పశువులపై బడుట

అతివృష్టి ఫలము

(ఒక విలేఖరి)

యాదవరం ౧౭-౧-౪౩ ఫ—

పది సంవత్సరములనుండి చెరువు గండ్లుపడి తెగియుండెను స్థ ౧౩౪౨ ఫ - లి చెరువు మరమ్మతుచేసిరి. సిమెంటు ము లేక యిబ్బందియుండెను. చి ౩ రివి ౨ దినములు రాత్రింబవలు అధికవర్షము వలన చెరువు పూర్తిగా ప్రవహించి పూజల శైకొనుచున్నది పాతగోడలు శిధిలమయ్యె కొత్తవి నిటగలవె ప్రతిష్ఠించు నెప్పరల్లినవి చాకలముక్తి కొట్టం యొడపడెను ఆపాయము కలుగలేక పండినపంటలు గింజకు ధరలేనందున కిస్తులకైన సరిపోవు జాలదు. రైతులు విలపించుచున్నారు

దీపావళికి గొప్ప అమ్మకము

అహమదాబాదు కాలికో జూబిలి అండ్ అసర్వామిల్లులు

దీపావళి బహుమతుల అమ్మకము ౧౩౪౩ ఆక్టోబరు ౩౧ తేదీ వరకు కూడ ఉండును

నూలుగుడ్డలు	స్వచ్ఛమైన స్వదేశీ గుడ్డలను కొనుము. భారతీయుడవు గానుండుము.	ధోవతులు
షర్టుగుడ్డలు		చీరెలు, శాలెల్లు
లాంగ్ క్లాథ్‌లు		శాల్లీన్లు
కోటుగుడ్డలు		తువాలలు
వాయిలులు		చవుకపుగుడ్డలు
పక్కగుడ్డలు		మల్మలులు
చేతిగుడ్డలు		డ్రిల్లుగుడ్డలు
కుట్టుపని నూలుఉండలు మరియు		పజాపుదుప్పట్లు
నూలుచుట్టను పంకెలలు		మొదలైనవి

అన్నియు కొత్తకొత్తనకములలో నీకెటువంటివి కావలెనన్న అటువంటివి దొరకును.
అమ్మక మెప్పుడు కొనువారికి బహుమతులు పంచిపెట్టబడును.

క్రిందిచోటికి పోయి దర్శింపుము:—

యస్. నానాలాల్ అండుకో,
సోల్ సెల్లింగ్ ఏజంట్లు,
2010—2011, పత్థర్‌గట్టి, హైదరాబాదు (దక్కన్)

లంజగుడి విశేషములు.

కొల్లాపూరు

(స్వకీయ విలేఖరి)

దేశ, కాల, మానములు

మా గ్రామము మహబూబ్ నగర్ జిల్లాకు [illegible] మా గ్రామము [illegible] ఈ గ్రామ పక్కల యేమియు [illegible] మురుగు [illegible] వర్షాకాలములో [illegible] ప్రవాహ పంటలు [illegible] నాలుగు [illegible] రిచుంగడు [illegible] నవహించవలయు పంటలు పండవలెను [illegible] ఏమియు మానుము గాదు

(తలవనితలంపు)

మొన్న చిత్త కార్తెలో బడిన రెండు దినముల యుత్తరోత్తర వర్షము పండిపోయిన చెరువుకు కొంత (సగముకంటె ఎక్కువ) నీరు వచ్చినది కొన్ని కుంటలు నిండినవి రైతుల ముఖకాంతి నిబ్బరిల్లి వాడు మొగము బట్టిన వర్షము [illegible] రెండు దినములు మాత్రమే [illegible] ప్రవాహ పంటలకేమియు నెక్కుడుగా నష్టము కలుగలేదు పరిస్థితులు గొంత యాశాజనకముగా నున్నవి ప్రజల సుఖములలో గొంత శాంతి యావహించినది ఉత్తర హస్త యొక్క సానుకూలత కొంత మారలని యున్నది

ఆయురారోగ్యములు

మా గ్రామ సమీపమున గల వనపర్తి సంస్థాన ప్రాంతములలో గొప్ప వొప్పలైన గొప్ప సంయుల మశూచికము గలదని వినుచున్నాము వనపర్తి వాక్సినేటరుగారయిన ఫజలే ఆలీ L M S గారు కడు నేర్పుతో దన్నివారణోపాయ కార్యమునందు దత్తపరులై విరామము లేక అగుచున్నారు మా పరిసరములలో [illegible] జ్వరాదులు అప్పుడప్పుడే [illegible] బయట [illegible] మా గ్రామములలో వారికిని ప్రబల బాధ కలదు

దోమల దండు

మూడు నాలుగేండ్ల నుండియు నంతకుముందెన్నడును లేని దోమలు మా యూళ్ళ నివాసమునకై వలసి వచ్చినటు లున్నది మా కివి నిరాధారముగ [illegible] ఇంతకు ముందు కొల్లాపురము ఆరెవ్వలలో జాల వినిబాధ కాని యిప్పుడేరణం వాసముమానిన మేతకైయనికిబోవు పశువుల రక్తముతో దృప్తిలేక మనుష్యుల నాశ్రయించినవి మా గ్రామము నాల్గు దిక్కులను పెంటగబ్బల గోతులును వాని సమీపము గుంటలు తోడయుండు [illegible] వర్షము లేక పోయిన [illegible] తేనెలు [illegible] కిటికీలు [illegible] లేవు

పాడి పంటలు

బహు బెట్టుగా యుండినందున పశువులకు పచ్చిమేత కై గొంత కష్టము గానున్నది ఇంతవరకు పశులారోగ్యము గానే యున్నవి ప్రజ సంతులు నాలుగవభాగమే బావుల యాధారమున వేసినవరి పైరు [illegible] నటులనే

శాసనములు, దేవాలయములు

మా గ్రామమునకు సమీపమున "వండిగుడి" యని యొక ప్రాచీన శోభితమగు శివాలయము గలదు కాకతీయ సామ్రాజ్యము నాటిదిగా దోచును దాని సమీపముననే "లంజగుడి" యని యొక టొకటి గలదు దాని శిల్పము చూచిన బౌద్ధస్తూపముగా గన్పడుచున్నది చుట్టును దవ్వబడినది అష్టదళ పద్మాకారమును స్ఫురింపుచున్నది అది [illegible] యొక్క [illegible] లభించినవట బౌద్ధమతనిరసనమునకై బౌద్ధ స్థాపములను "లంజగుడులు" అని పిలుచుకొనుట గలదు [illegible] సమీపమున గద్దె స్తూపములవలె గాక నిడివియంతయు శిలామయముగా యున్నది

మా గ్రామమున ఖిలా పొడగల్ (వనపర్తి నుండి పది మైళ్ళు) లో గల [illegible] శిథిలపటడిన శాసనములు గలవు; ఆయ్యవి [illegible] దేవరాయులకు తెలియ వచ్చుచున్నది ఆప వారము [illegible] పులిబొలల సోమశిల [illegible] నయను గ్రామములలో శాసనములు, దేవాలయములలో గలవు కాని పరిశోధకాభిలాషులు గమనించెదరుగాక!

వ్యాయామములాట

[illegible] కలదైయున్నను మా ప్రాంతములలో [illegible] వ్యాయామములాటయు [illegible] గోటబోవు మిన్నయములకు గొడ్డు [illegible] చెలరేగిన పనులలేక [illegible] యెక్కుడు యోగ్యముగా వినియోగింప నేమిని [illegible] ఆటలు [illegible] నాపే [illegible] గంధర్వులు [illegible] ప్రత్యేకముల వకలిపదని రేమియూ మా సౌభాగ్యము [illegible] ఆధారము [illegible] చికొని నటులున్నది

పిడుగుపాటు

మా గ్రామమునకు 16 మైళ్ళ దూరమున్న గోకులవల్లి యను గ్రామములో చిత్రకార్తెలో [illegible] దినమున పిడుగు పడెను ఇంటి ముందట [illegible] ఒకడు సమీపమున [illegible] అపాయమేమియు లేదని తెలిసినది

ఇట్లు,
సూర్య నారాయణరావు

ప్రభువుగారి సాల్గిరా జులూసు

ప్రాథమిక పాఠశాల మాసాయిపేట

(మెదక్,

యీరోజు అనగా ౧వ రజబ్ రజమ్ ౧౩౫౨ హి [illegible] శ్రీయుత నృసింహారావు వకీలు హైకోర్టుగారి అధ్యక్షునిగా నియమింపబడెను —

గడిచిన సం॥రం యేర్పాటు చేయబడిన సభ [illegible] నాగుపూరు రోడ్డు సమీపమునకై సభ యేర్పాటు చేయబడి విచిత్రములగు రంగులతో శృంగారింపబడెను మహా ఘన నిజాం ప్రభువుగారి దయాసత్వమును బొగడుకొనుచు గ్రామము నిండిన [illegible] గ్రామస్థులు మొదలగు వారందరును యేడించి వేడుకను మాపటవచ్చిరి తర్వాత బాలురు [illegible] మొదలిడి ౨ గంటలకు సమాప్తపరచిరి ౩ గంటలనుండి శ్రీయుత రాజేశ్వరరావుగారు గ్రామకరణం మరియు శ్రీయుత వెంకటకృష్ణయ్య గుప్తగారున్నూ పాఠశాలయొక్క అభివృద్ధియు పిల్లవాండ్లయొక్క బుద్ధికుశలత తెలివితేటలు విద్యావిధేయతల గురించియు ప్రధానోపాధ్యాయుల గారు అభివృద్ధి గురించియు వ్యాసము వినిపించి సభను కృతజ్ఞతాపూర్వకముగా సా॥ ౧౩౪౩ ఫ సంవత్సర పరీక్ష సమయమున వృత్తిరైన వారికి రూ౧౦ పాయీల పుస్తకములను తెప్పించి బహుమానముగా బాలురకు ఒసంగిరి తర్వాత ఆలీనాయి [illegible] ప్రధానోపాధ్యాయులుగారు [illegible] జగద్విఖ్యాతినష్టములను బాలుర తెలివితేటలను విద్యాసక్తి గల సర్కారువారు బాలుర అభివృద్ధికి బీదలను శిక్షణకై ఏర్పరచిన ధర్మపాఠశాలలు వదలిపెట్టకుండ పిల్లలను సబుకు చెప్పలను తప్పించవలెనని తల్లిదండ్రులందరి మాత్యము [illegible] సంభాషించిరి తర్వాత స్వాతంత్ర్యపూర్వకముగా [illegible] శ్రీయుత నృసింహారావు వకీలుగారు యిట్టి పురాతనమైన గ్రంథాలయమును యింకా అభివృద్ధి చేయవలెనని [illegible] ప్రధానోపాధ్యాయులగారు పాఠశాలలకొరకు యిచ్చిన సహాయమునకు కృతజ్ఞత [illegible] శ్రీయుత యమ్. గోపయ్యగారు [illegible] అలీసా॥గార్లు [illegible] శ్రీయుత వెంకటరెడ్డి [illegible] గారు [illegible] ౧ గంటకాలము ఉపన్యసించిరి

యిచ్చట గ్రంథాలయము [illegible] ౧ గంటలనుండి [illegible] గంటలవరకు తెరువబడును [illegible] అయినగాని [illegible] పత్రికలు వచ్చుచున్నవి [illegible] గ్రంథాలయమునకు గంజీనా [illegible] తెప్పించినారు

కార్యదర్శి
గ్రంథాలయము
పాఠశాల మాసాయిపేట (మెదక్)

విత్తనములు

వర్ష చలికాలముల కొఱకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును తొందరగా ఆర్డరులు పంపుడు తోట పనియేమి విషయమున సలహా ఉచితముగా యివ్వబడును.

ఎం ఆర్ సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు,
మాజిహార్టికల్చరల్ సర్వే ఆఫీసర్ సర్కారు [illegible]
ది పాయినీర్ హార్టికల్చరల్ యినిస్టిట్యూట్
౧౫, రెసిడెన్సిరోడు హైదరాబాద్

ప్లేగు నివారించు మార్గములు

జనులు ప్రభుత్వమువారితో తోడ్పడవలసిన అవసరము

హైద్రాబాదు వైద్యారోగ్య శాఖ యొక్క డైరెక్టరు గారు క్రిందిప్రకటనను ప్రజలకు తెలియుటకుగాను పంపినారు

ప్లేగు రాకుండ టీకాలు అందరికి ఉచితముగా వేయబడును ప్లేగు రాకుండ జేయుటకు ఈ టీకాలకంటె శ్రేష్ఠమైనదేదియులేదు దీనిని అనేక సంవత్సరములనుండి ఉపయోగింపగ అది నిరపద్రవమైనదని నిర్ధారింపబడినది

పరిశుద్ధి ప్లేగునుండి రక్షణకమాత్రమే గాక ప్రతి రోగమునుండి కూడ తప్పించుకొనుటకు చాల ముఖ్యమైనది సున్నము వేయుటవలన మాత్రము రోగము రాకుండ పోజాలదు అయినను సున్నము వేయుటవలన పూర్తిగా శుభ్రపడును దానివలన గదులలోని సామానును పరుపులను ఇతర వస్తువులను ఎండలోకి ... చాల ఉపయోగకరమగును ... మూలలలో చెత్తకూడి వచ్చును ... ఎలుకలును పురుగులును చేరవచ్చును వాటివల్ల ఆరోగ్యము నాశమగును సున్నము కొట్టుటవల్ల ... తీసి పారవేయుటకు వీలగును మంచి ఆరోగ్యము కోరువారు ... పరిశుద్ధముగా నుంచుకొనవలెను ... ప్రతివారును తిను ఆహారమును ధాన్యపుగింజలను ఎలుకలు చొరలేని పెట్టెలో నుంచుకొనవలెను ప్రకృతి ... ఇండ్లను గోడలను ... పురుగులను చంపు ... చల్లుట మంచిది ... వస్తువులను ... తీసివేసి గాలిలో సూర్యరశ్మికి ఎండబెట్టుట మంచిది

ఆరోగ్యమును కాపాడుకొనుటకు ... బావిని ఎల్లప్పుడు ... చేయవలెను. ... ఏనుగకాలు మొదలగు వ్యాధులను వ్యాపింపజేయు దోమలు పుట్టుచోట్లను తగ్గింపవీలగును

ఎక్కడైనను ఈ బావులనుగాని తొట్లనుగాని ... దోమలను ఫట్టించు ... హైద్రాబాదు ... మలేరియా శాఖవారికి ... ఎక్కువ యిండ్లలో ప్రవేశ

ము నివారించబడుట అత్యవశ్యము, ఈవిధముగా పర్యవేక్షణ ఏర్పడుచు లాభములను గ్రహింప నివారించుట వలన ...౨౦౦౦ చోట్లనుండి అంటువ్యాధి యుంటివారికె గాక చుట్టుప్రక్కలవారికి గూడ విశేషముగా వ్యాపించుచున్నది

నిర్ణయింపబడిన ప్రకారము మొదలగు ఆరోగ్యోపయోగములు ఏర్పడునో అవి ప్లేగు మలేరియా శాఖలు పురపాలక సంఘము వారి ఆరోగ్యాధికారులకు చాలా తోడ్పడగల వు ... ఆవశ్యకమైన ... శాశ్వతముగా ప్రాప్తించుటకును ... ప్లేగు వచ్చు ... లో జనులకు టీకాలు వేయించుకొనునట్లు ఒప్పించుటకు చాలా తోడుగా నుండగలరు

హైద్రాబాదుకు ఇతరరోగ ప్రదేశములనుండి వచ్చు జనులవల్ల ప్లేగు పెరుగుచున్నదని తెలియుచున్నది ... మెడికల్ హాస్పిటలు కొన్ని చోట్లలో సంవత్సరము ... ప్లేగుకుండును ఈ సంవత్సరము ... స్థలములోను, చంద్రాయనగుట్టలోను ... ప్లేగు తగిలినవారు గలరు ... ప్లేగు శాఖవారియొక్కగాని పురపాలక సంఘమువారియొక్కగాని అధికారముననులోబడలేదు ప్లేగుశాఖవారి యుక్తి ... కొనసాగుటయందు బోట్లలో బయటినుండి ప్లేగుతగిలి వచ్చినవారు ... మాత్రమే గలరు


గతమూడు సంవత్సరముల లెక్కలను చూచినచో మనుష్యుల వలననే ప్లేగు వ్యాపించుచున్నట్లు తేలుచున్నది ఎలుకలను చంపియు ... జనులకు టీకా లవేసియు హైదరాబాదున ప్లేగు మొదలగునట్టి వ్యాధులను ... ప్లేగు ... తగ్గగలదని ... ప్లేగుతగిలిన చోట్లనుండి వచ్చువారలను ... జనులు ప్రభుత్వమువారికి తోడ్పడు ... ప్లేగును ... చేయవీలగును

స్త్రీలు, రైల్వే ప్రయాణము

ప్రత్యేకముగా స్త్రీలకుగాను ఒక పెట్టెయుండు ... ప్రయాణము చేయు స్త్రీలు స్త్రీల పెట్టెగా ... ప్రయాణము చేయుటయందు ... ప్రయాణికులకు ముఖ్యముగా ... ఎక్కువవారికి చాల అసౌకర్యము కలుగుచున్నది కాబట్టి స్త్రీలు స్త్రీలపెట్టెలోనే ఎక్కగలరని ప్రార్థన ... ప్రవేశము ... అని నిజాం రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజరు గారు ...

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ కార్తీక శు॥ ౧౨
సోమవారము

సంస్థాన రాజకీయముల ధోరణి



ఇటీవల కొంతకాలమునుండి, ముఖ్యముగా మూడు గుండ్రబల్ల సభలు పూర్తియై జాయింటు పార్లమెంటరీ కమెటీ చర్చలు ప్రారంభమైనప్పటి నుండి సంస్థానప్రజల రాజకీయాందోళనము వడిగా హెచ్చుచున్నట్లున్నది వివిధ సంస్థానములయందు ప్రజలు సభలుచేయుచు నూతనరాజ్యాంగ నిర్మాణమందు తమకు శాసనసభలలో ప్రాతినిధ్యము తగినంత ఉండునట్లు చేయవలసినదని తీర్మానములు చేయుచున్నారు అయినను వారు ఇంకను అరాజకము విప్లవమార్గముల వైపుబోక యుండుటవలన సంస్థానాధిపతులు ఇప్పటికైనను మేల్కొని జాగ్రత్తపడి ఆందోళనమును తగ్గించి సంస్థానములయందు శాంతిని నెలకొల్పుటకు అవకాశము గలదని తేలుచున్నది

సంస్థానపతులు ప్రజాభిప్రాయమును సంతృప్తిపరుపవలసి యున్నది ప్రజలు ప్రభుత్వము తమకు బాధ్యులైయుండు రాజ్యాంగమును అపేక్షించుచున్నారు ప్రజా ప్రభుత్వమే సంతృప్తి నిచ్చునని గాని ప్రభుత్వము ఒక్క రాజునకులోబడియుండు రాజ్యాంగము దోషయుతమని గాని చెప్పగూడదనియు, సరిగా పరిపాలనను నిర్వహించునప్పుడు రెండు ఒకటేయనియు కొందరు వాదింపవచ్చును. ఈ వాదమునకు సమర్థకముగా యూరోపునందు నియంతృపద్ధతిని వారు జూపెదరు అయితే భారతదేశమునందు ప్రజాభిప్రాయ మింకను ప్రజాప్రభుత్వమునే అభిమానించుచున్నది సంస్థానాధిపతుల నిరంకుశ పరిపాలనము వలన కలుగు కష్టములు సంస్థానప్రజలలో బాధ్యతాయుత ప్రభుత్వము కావలెనను కోరికకు ప్రాబల్యమొసగునట్టివి సంస్థానప్రజల ఈకోరిక వారి ప్రభువుల వలన తీరకపోవుటచే వారు బ్రిటిషు ప్రభుత్వము వారి శరణుజొచ్చుట సంస్థానములకు కళంకావహకమై యున్నది ఇట్టిదాని సంభవింపజేయకుండ జేయుటకై సంస్థానపతులు లేనిపోని శాసనముల నేర్పరించి తమ ప్రజలనోళ్లను కట్టవేయజూచుటబౌదార్యము నుగాని దూరదృష్టినిగాని జూపదు

వారముక్రోజుల క్రిందట రాంపూరు సంస్థానమునందు ఆందోళనము జరుగుచున్నట్లు వార్తలు తెల్పి యుండెను అందోళనచేయువారి నాయకుడు సంస్థాన ప్రధానమంత్రిగా నున్నవారికి ప్రజ[illegible] ఉడు అని చెప్పినదానినిబట్టి ప్రభుత్వము శాసనమునకు బద్ధముగాక వర్తించుటచే ప్రజలకు భరింపరాని వ్యయభారము ఏర్పడుచున్నట్లును వారికి వ్యక్తిస్వాతంత్ర్యము లేనందువలన అసంతృప్తిగానున్నట్లు సూచితమగుచున్నది దేశాయి సంస్థానాధిపతుల సమ్మేళనమునందు జరిగిన గూర్చిన వసంతములో కొందరైనను సంస్థ

ఉండకపోదని మేము తలంచెదము ఆ అధిపతి ఖర్చుపెట్టినప్పుడు ఇష్టమువచ్చినట్లు అపరిమితముగా ఖర్చుచేయుట వలన యిప్పుడు ఋణబాధము సహజమై ఏమియుపాయమా అనకొనుచు పుదుచ్చేరియందు మనోవిశ్రాంతికై యున్నట్లు ఒకవదంతి పుదుచ్చేరియం దుండుటకు కారణమేదియైనను వారు ఖర్చులనమాత్రము అపరిమితముగా చేసియుండెనను వదంతిలో స్వల్పమాత్రమైనను సత్యము ఉండితీరవలయును నిప్పులేక పొగరాజదుగదా బరోడా దేశీయసంస్థానములలో అన్నింటిలోకి నవీనపద్ధతులపై పరిపాలనను జరుపుటకు ముందంజ వేసినదని చెప్పబడును. అట్టి సంస్థానములోకూడ ప్రజలు యింకను ఎక్కువబాధ్యతను కోరునప్పుడు తక్కిన సంస్థానములమాట చెప్పవలయునా?

ప్రజలకు ప్రభుత్వమునందు పాల్గొనవలెనను అభిలాష నీతిబాహ్యమైనది కాకపోవుటయేకాక ఆకోర్కెను తీర్చుటవలన సంస్థానాధిపతులకు విశేషభారము తగ్గును వారు యిచ్చవచ్చినట్లు వృథా వ్యయముచేయ వీలులేకుండుట వారి శ్రేయస్సుకును కూడ మంచిదేకదా ఇంకను ఇతరరాజ్య పద్ధతులవలన లభించని లాభములు కొన్ని ప్రజాప్రభుత్వ పద్ధతివలన కలుగునను విషయమును ఇదివరకే పలువురు రాజకీయవేత్తలు వివరించి యున్నారు ఈవాదనయంతయు ఎట్లున్నను ప్రజాభిప్రాయము మహా ప్రవాహముగా ప్రజా ప్రభుత్వమువైపు మొగ్గునప్పుడు దానికి ఎదురొడ్డుటవలన అనిష్టమేగాని అన్యథా జరుగదు కనుక పరిస్థితులు విషమింపక పూర్వమే సంస్థానములు క్రమ క్రమముగా ప్రజలకు ప్రభుత్వమును బాధ్యముగునట్లు చేయుట వివేకమగును.

గ్రంథపరిచయము

ఐరావతి దీపావళీ సంచిక

ఐరావతి దీపావళి సంచికను కృతజ్ఞతతో అందుకొంటిమి సంచిక దీపావళి పండుగకు దగినట్లు వివిధ వర్ణములయందు ముద్రితములైన వ్యాసములచేతను చిత్రములచేతను విరాజిల్లుచున్నది ఇందు రంగూనులో దీపావళిపండుగ పూర్వము జరుపబడుచుండిన రీతికిని ప్రస్తుతరీతికి గల మార్పు నారదశేఖరులో అహ్లాదకరముగా తెలుపబడినది. "చూపాయా" అను వ్యాసములో దీపావళి పండుగనాడు జూదము కొల్పుటలో ధనము వ్యర్థము చేయగూడదనియు ఆనాడు ఖర్చును ప్రోత్సహింప నియమము పూనవలెననియు ప్రబోధము గ్రామ్యభాషలో వ్రాయబడినది రంగూనులో దీపావళిపండుగనాడు ఎలక్ట్రిక్ దీపములవల్ల నగరమునకు కల్గుశోభను సూచించు చిత్రములు రంగులవి గలవు

ఇవంతయు సరిగానే యున్నది కాని ఈ సంచికలో మాకు వప్పుదయుండని 'మీరకృష్ణుని'' చిత్రము. 'ఐరావతీపత్రిక'' యని ఇంగ్లీషునందు గుర్తింపబడియున్నది. శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారిచే రచితమగు 'హిందువుల పండుగలు' అను గ్రంథములో రాధన ఫుటకును రాగిన ఫుటకును మధ్యనుండు కృష్ణునిచిత్రమునకు ప్రత్యేక హిందువుల పండుగలు లోని శ్రీ రామాచారిగారి చిత్రమే మూలమగుటచే అట్లు కృతజ్ఞత పూర్వకముగ చెప్పకనియుండుట మంచిది

దీపావళి'' యను శీర్షికతో వ్రాసిన సంపాదయము, రాజకీయములగూర్చు అప్రస్తుతముగా కృష్ణస్వరూప చర్చచేయబడి ప్రైజ్వన 'హిందువుల పండుగలు' ను శ్రీయుత ప్రతాపరెడ్డిగారు గావించిన విమర్శయే ఇందు కొన్నించుటయు, ఆంధ్రీకరింపబడు వారి గ్రంథము "దంగీనావలో'' అను నిట్టి నాటిని గ్రంథమున ఉన్నవి, వాడియుండుటయు అన్నియు తెన్నింగించి గానని చెప్పనక్కరయు జరుగుట సరిగాలేదు కృష్ణుని ప్రాచీన చిత్రస్వరూపమును గూర్చి 'భారతి'' యందు జేయబడిన విమర్శ యెక హిందువుల పండుగలు, తియవా వే.

గోలకొండ పత్రికాభినందన పంచరత్నములు

ఆవుసూరు, వెంకటేశ్వరాచార్యులుగారు
ప్లీడర్ చిన్నకోడూరు (కరీంనగరము జిల్లా)

శా. శ్రీరాజిల్లు నిజామురాష్ట్రమున, సం
    శ్రేయముగా నాంధ్రభా
షారామామణి వృద్ధిజెంద నిజదే
    శంబందు వార్తావళిన్
ధారాళంబుగ దెల్పగా వెలసె, ని
    దర్శన్ యవృష్టంబె, యా
కారంబై యరపాంపత్రిక యనం
    గా "గోలకొండా" ఖ్యతోన్.

ఉ. ఆర్థిక సాంఘికైహిక మ
    తాదిక నైతిక ధర్మకర్మశా
స్త్రార్థ విమర్శనల్ సకల
    సాంఘములన్ గొని చర్చజేసి,
ర్థ్యము, దేశసేవ సుక
    రంబుగ జేయదలంచి నిర్ధరన్
వర్ధిలుచున్న దాంధ్రమున
    వక్తలవాగ్విభవంబుతోడుగాన్

మ. పొగబండ్లెల్లను వచ్చిపోవు సమయం
    బొప్పారి, ధాన్యంబులన్
దగనేవేళల వేనికట్టులో వెలల్
    దైనందినం దెల్పుచున్
నగరశ్రేష్ఠ ననంజెలంగుచు నిజాం
    నా హైదరాబాదునం
దగంబై వెలయున్ సుసోమ మరియై
    దోవార మందున్నిలన్.

చ. సకలజనోప యోగమతి
    సంస్తుతి నొప్పగ నాంధ్రభాషయం
దొకటి గభీరతన్ వెలసె
    త్రొప్పుబ జారుననుండి, యాంధ్రమా
తకు నిలసేవజేయు మను
    తన్ననిశం బలరారు వ్యాసమా
పముగ వార్యులన్ మతియు
    బండితులెల్లరు బ్రస్తుతింపగాన్

కం. ఇలగల పలువిషయములను
సలలితముగ దెలుపుచుండు సమయమునకున్
ఫలమధికము వెల సరసము
తిలకించిన 'గోలకొండ' దెలియగవచ్చున్.

శా. భారద్వాజ పవిత్రగోత్రుడు శుభా
    వస్థంబ సత్పుత్రుడున్
శ్రీరత్నాంబకు నావుసూరనను
    శీయుండు నైభూధవా
ఖ్యన్ రంజిల్లు గుణాభిరామునకునన్
    గారాలు పుత్రుండను, గో
పాల్ రాయుండు రచించె నీవిధమునన్
    బై పంచ రత్నంబులన్

కరీంబాయి కంపెనీ విరామము

కరీంబాయి మిల్లులకు మేనేజింగు ఏజంట్లుగను కరీంబాయికంపెనీ తాదుకంపెనీలకు తమ అప్పులను తీర్చుటకు మిసర్సు ఫెర్గుసన్ అండ్ కంపెని, వారను అకౌంటెంట్లుగా రిసీవరుగ వల్లుకి ఒప్పచెప్పి విరమించుకొనినారు ఇప్పుడు మధువ నిజాం ప్రభుత్వమువారికి కరీంబాయిగారు బ్యాంకర్లుగ ఉంటిరి. ఆ ప్రభుత్వమువారి యదీనములో కరీంబాయి మిల్లుల షేర్లు జాగు ఏజన్సీ కన్నది. ప్రభుత్వమువారు ఒక కమిటీని ఏర్పరచి నారు మిల్లులవారికి కొనినను కంపెనీలో కొందరు తిరిగిరాటలేనిది ఏపని చేయుటకు వీలు కాకుండ నిజాం మిల్లుల భవిష్యత్తు నిర్ణయింపబడుటకై కొన్ని సమయముల వీరు బాగుగా ఆలోచించియున్నారు.

స్థానిక వార్తలు

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము

రాబోవు గురువారము నన్నయ వర్ధంతి

ఈ నిలయమునకు మల్లంపల్లి భవానమ్మగారు నవలలు నాటకములు మొదలగునవి ౨౫ గ్రంథములను దానము చేసియున్నారు

శ్రీయుత ఖండవల్లి లక్ష్మీరంజనము బి ఏ గారు తమ తండ్రిగారగు బ్రహ్మశ్రీ ఖండవల్లి సూర్యనారాయణ శాస్త్రి గారి (కీర్తిశేషులు) జ్ఞాపకార్థముగ నిలయమున కెబది కి పైన సంస్కృతాంధ్ర గ్రంథములను దానము చేసియున్నారు

కే వాసుదేవరావుగారు, శ్రీమతి కె వి యస్ బాయి గారు నిలయమునకు రెండు మూల్యములు దానము చేసియున్నారు

నిలయము పక్షమున వీరందరికి కృతజ్ఞతావందనము లర్పించుచున్నాను

రాబోవు గురువారము ౨వ నవంబరు సాయంత్రము ౫½ గంటలకు నిలయ మందిరమున నన్నయ భట్టారకవర్ధంతి జరుపబడును సుప్రసిద్ధ పండితులగు రాయప్రోలు సుబ్బరావు కుములేటి సీతారామయ్య ఎం ఏ, సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి, ఖండవల్లి లక్ష్మీరంజనము బి ఏ గారలు పన్యసించెదరు

ఇ సీతారామరావు ఎం ఎస్సి
గౌ కార్యదర్శి

ప్రభువుగారి జన్మోత్సవ విశేషములు

మా భువ ప్రభువుగారి జన్మోత్సవ సందర్భమున పబ్లిక్ గార్డన్సునందలి అడిసు హాలులో రవివారం అక్టోబరు ౨౧ తేదినాడు రాత్రి ౮ గంటలకు దర్బారు జరుపబడెను ప్రసిద్ధులైన అధికారులందరు వచ్చియుండిరి ౮ గం ౨౦ నిలకు ప్రభువుగారు వచ్చిరి రాత్రి అహారానంతరము వజరాగాల నర్పించినపిమ్మట దర్బారు ముగిసెను

ఆరోజే ఉదయము ౭-౩౦ గంటలకు జిల్లాపోలీసువారు కవాతు చేసిరి జిల్లాపోలీసు శాఖాధ్యక్షులగు జె ఇ ఆరడ్స్ట్రాంగు దొరగారు పోలీసులను పరీక్షించిరి సెల్యూటు అనంతరము అందరు వరుసలు దీరి నడచుటజరిగెను కడపట వాగ్ మహమ్మద్ గారు ప్రభువుగారి చిరాయువుకై ప్రార్థన జరిపిరి

ప్రభువుగారి జన్మదినమునాడే మదరాసులో గులాం అహమద్ గారి అధ్యక్షత్వమున సమావేశమైన సభ శ్రీ ప్రభువుగారి జన్మోత్సవమునుగూర్చి సంతసమును చెల్పు తీర్మానము నంగీకరించి ప్రభువుగారికి పంపెను ప్రభువుగారికి మనవడు జనించినందుకుగూడ సంతసము ఆ తీర్మానము లో తెల్పబడెను హైదరాబాదు ఆది ఆంధ్రవాలంటీర్లు సేనకూడి ప్రభువుగారి జన్మదినోత్సవమును జరిపి వారి చిరాయువుకై ప్రార్థనలజేసెను

రాయచూరులో జన్మదినోత్సవమునాడు పురీమందిర స్థలములో పోలీసుకవాతు జరిగెను సాయంకాలము జరిగిన ఆటపందెములలో సర్కారీ ఖానిపాఠశాల విద్యార్థులవరకు పాల్గొనిరి నవాబ్ మీర్ అహమ్మదలీఖాన్ అవ్వల్ తాలూక్దారుగారు బహుమతులను పంచిపెట్టిరి అధికారులందరున్ను అనగుండి రాజాగారును హాజరైయుండిరి ప్రభువుగారికి ప్రజలకింపు సీర నలపాడిని పిమ్మట అల్పాహారముల తో ఉత్సవము ముగిసెను ఇట్లు బులెటిను తెల్పుచున్నది

—— రాజ పోశల్య్యన

సాహెబ్ వోదాని బ్ స్పెయిన్ బహద్దర్ గారు హైదరాబాదునకు వచ్చిన ముగ్గురు వచ్చెదరని తెలియుచున్నది

ఉద్యోగవిషయములు

అసిస్టెంటు యింజినీరు ఎస్ యం ఘని గారి ఉద్యోగకాలపరిమితి ౧౩౪౩ ఫ ఆఖరువరకు మరల ప్రభుత్వము వారిచే పెంచబడినదని తెలియుచున్నది

దారుష్ షఫాకున్నత పాఠశాలయొక్క ప్రధానోపాధ్యాయులగు సాలంబీగ్ సయ్యద్ బి ఏ బి టి గారికి రెండుసంవత్సరములు సరాసరి సెలవు పైన నీయబడినట్లున వారి స్థానమున షౌకతాలి బి ఏ గారు నియమింపబడినట్లును తెలియుచున్నది,

మహమద్ ఖాన్ గారు బీదరు అవ్వల్ తాలూక్దారుగాను యస్, బద్రుద్దీన్ గారు కోర్ట్ అఫ్ వార్డ్సుయొక్క నాజింసా॥ గాను, హమీదు మొహియుద్దీనుగారు ఉస్మానాబాదు అవ్వల్ తాలూక్దారుగాను మీర్జామహమ్మద్ బెగ్ గారు నిజామాబాదు అవ్వలు తాలూక్దారుగాను బాబేహుకూమత్ అధ్యక్షులవారిచే ఖాయము చేయ బడినది

హైకోర్టువారు శిఫారసుచేయగా కి॥సే॥ నవాబ్ ఖాన్ ఖానాబహద్దర్ గారి యపేటులో ముస్సిఫ్ అగు ఆల్సీరషీ దుద్దీను గారి ఉద్యోగ కాలపరిమితి మరియొక సంవత్సరము పెంచబడినది

మౌల్వీ హసేరుద్ జమాన్ తహసీల్దారుగారికి ఔరంగాబాదు సూబేదారుగారి శిఫారసువలన డిప్యూటీగాను ఖాయమైనది

మౌల్వీ మహమ్మద్ ఉమార్ ఖాన్ సాహెబ్ గారిని ప్రనేతనుండి భూపాలపల్లి తహసీలుకును, మౌల్వీ అహమద్ అబ్దుల్ కాదర్ సాహెబ్ హుసేనగారిని జాగిర్దారునుండి ఏనుకును మౌల్వీ మొయిను దీను సాహెబ్ గారిని పేటనుండి అన్నీతునకును మౌల్వీ హసేరుజ్ జమాన్ సాహెబ్ గారిని జాల్నాకును, మౌల్వీ నసీరుల్ హుదా సాహెబ్ గారిని బెలాలినుండి భూంపారు తహసీలుకును మౌల్వీ షుకూర్ అలిఖాన్ సా॥ గారిని భూత్పూరునుండి బలాలికిని మౌల్వీ అబ్దుల్ వాహెబ్ సా॥ గారిని ఖాండహారునుండి పిదరుకును తబాదిలా చేయుటకు అజ్ఞయైనది, వీరందరు తహసీల్దార్లు

మౌల్వీ సయ్యద్ జామిన్ హుసేన్ సా॥ గారు మెదకునుండి నారాయణపేటకు మౌల్వీ మహమ్మద్ షంషుద్దీన్ సా॥ గారు నారాయణపేటనుండి గద్వాలకు మౌల్వీ మహమ్మద్ ముస్తఫాఖాన్ సాహెబ్ గారు ఉద్గీరునుండి మెదకునకును తబాదిలా చేయబడిరి వీరు గిర్దావరు తాలూక్దార్లు

ఔరంగాబాదు పరిశ్రమల పాఠశాల తీసివేయబడదు

అసత్య వార్తలకు జవాబు

సమర్థ వార్తాలయాధ్యక్షులువారు ఈక్రింది విషయమును లను ప్రచురించుచున్నారు —

ఔరంగాబాదులోని పరిశ్రమల పాఠశాల తీసివేయబడు చున్నదను భయమును ఆ జిల్లా ప్రజలు వాణిజ్య పారిశ్రామిక శాఖాధ్యక్షులవారికి విన్నపమును పంపుకొనిరని అవిషయమును గూర్చి పత్రికలలో వచ్చిన వ్యాసములు విపరీతాభిప్రాయములను కల్గించునవియు కొన్ని మొదల సంపూర్ణాసత్యములునై యున్నవి. వాస్తవమేమనగా ముఖ్యమైన పరిశ్రమల పద్ధతి నేర్పుటకై క్రొత్తది ఏర్పాటు చేయబడినది. ఈ పద్ధతుల వలన ఔరంగాబాదులోని పరిశ్రమల పాఠశాల లయందలి నేతశాఖను గాని తక్కిన శాఖను గాని ఎత్తివేయుట కుద్దేశము లేదు. ప్రారంభవిద్యను ఆపాఠశాల లో చెప్పవలెనని ఉద్దేశము గలదు. ప్రత్యేకముగా వృత్తివిద్యను నేర్పుటకై ఏర్పడిన ఈ పాఠశాలలు ప్రారంభవిద్య నొసగుట ఈ పరిశ్రమ సంస్థల ఉద్దేశమే భిన్నముగును. ఈ పాఠశాలకు సంస్కరించునప్పుడు ఈ విషయము బాగుగా ఆలోచింపబడినది.

గృహపరిశ్రమాలయము చేసినపని

వాణిజ్యపారిశ్రామిక శాఖానివేదిక, ౧౩౪౧ ఫ

ప్రభుత్వ విమర్శనము

౧౩౪౧ ఫ లో కార్యములు జరిపిన తీరును గూర్చి వాణిజ్యపారిశ్రామిక శాఖాధ్యక్షులు గావించిన నివేదికపై ప్రభుత్వమువారు గావించిన విమర్శనము ఈ క్రింద ప్రచురించబడుచున్నది.

గృహపరిశ్రమాలయమున (కొటేజి ఇండస్ట్రీసు ఇన్స్టిట్యూట్) ఈ సంవత్సరము పనియుండెను. దానికి ఇచ్చిన రూ ౧౫౬౦౦ ల ఆయ్యెను. ఉన్నంతవరకు పోషణగా రూ ౬౭౦౦ ల ఖర్చు అయ్యెను. ఈ సంవత్సరములో అమ్మకము మిక్కిలి హెచ్చుగా జరిగెను. చాలమంది శిష్యులు అభ్యసించు మాచిరి. ఈ సంస్థను విశేషమేమనగా ఇది ప్రభుత్వ సాయముగా వచ్చిన అనుభవజ్ఞుల ద్వారా ప్రభుత్వమువారి ఆధ్వర్యమునుండి ప్రయోగముగా నడిపింపబడి —

* * * * *

నేని అలయము కొండు కొద్ది వలన ఉండవలెనని తెలియుచున్నది. ఇక్కడి వనరులు, నగిషీపని, చిత్రపుపని మొదలగు గృహపరిశ్రమలను పోషించుటకై ఈ కార్యాలయము ప్రారంభింపబడినది. దీనికంటె ముఖ్యమైనది ఏదనగా, ఈ చేతిపనులపై నేయుటకు, రంగులు వేయువారికి బోధించుటకు దానివలన అట్టివారికి ఉత్సాహము కూడ లభించును. ఇందువలన వారు ముందటికంటె ముందు గా యంత్రపు వస్తువులతోను పోటీపడి గలుగుదురు. సాధారణముగా మంచి మెరుగైన వస్తువులను ఆఖ్యమానింపుచో గ్రామీణ పోటీగా వస్తువులు సిద్ధమగునని సులువుగా ఓ దిండు చెప్పవచ్చును.

గృహపరిశ్రమాలయమునకు సంబంధించిన కాలములో ... ఏకుచుంటే ఇటువంటి బట్టలు అమ్మబడెను. ... రూ ౭౪౦౦ ల వెలగల వస్తువులు అమ్మబడినవి ... గ్రామీణ పోటీ ... ఉనంపు ప్రత్యేక ...

గుల్బర్గా జంపఖానా ఫ్యాక్టరీలో చౌకయైన జంపఖానాలను తయారుచేయుటకు ఏర్పాట్లు చేయబడినవి. ఆజంపఖానాలు బాగుగా అమ్ముడుపోవుచున్నవి. ఇంతేకాక వరంగల్లులో జంపఖానాలను తయారు చేయుటకు చాలాసహాయము చేయుచున్నది. కొన్ని మంచి జంపఖానాలు తయారుచేయబడగా వాటిలో కొన్ని అమ్మబడినవి. నేతప్రదర్శన స్థానములు ౧౨౪౩ మంది పనివారి కాఫీసు నిచ్చెను.

సర్కారుమస్లిన్ ఫ్యాక్టరీకి వాల్లయించును ... అమ్మకము విజయవంతమగుటచే అమ్మకము ... లోకంటె బాగుండెను. ఫ్యాక్టరీని నిర్వహించుటకు ఖర్చు తగ్గించబడెను. అమ్మకము ఎక్కువగుటతో సంవత్సరాంతమున కొంతలాభము చూపింపవచ్చును.

ఈ పనివిషయములో సర్వేసమితి యతడు వివేదిక ... మూసోనాగలకు అత్తాపూర్ రాజాపరిశ్రమయందు అనేకకాలములుగా రాబోవు విచారింపబడెను. నివేదిక ప్రకటింపబడెను.

ఇండస్ట్రియల్ ఏరియాలో నజీర్ సుల్తాన్ హోగాను కంపెనీ యొకటియు ఇంపీరియల్ టొబాకో కంపెనీ యొకటియు చేరినవి. రెండవది అప్పుడే సైపులను తయారుచేయుట ప్రారంభించినది. హైద్రాబాదు ఆయుధశాలల ఫ్యాక్టరీలు అధికముగా చేరవచ్చును.

౧౨ మంది దరఖాస్తుదారులకు ఇండస్ట్రియల్ ట్రస్టు ఫండునుండి ఇంతవరకు లియబడెను. ౭౫ మందికి వేయింటికరకు ఋణము ఈయబడలేదు. ఇందువలన చిన్నపరిశ్రమలు ఉన్నవి ... కొంపబడలేదని తెలియగలదు. హైదరాబాదు లో ... కొరకు ఒకపరిశ్రమకు రూ ౧౫౦౦౦౦ లు ఖర్చుచేయబడెను. ఇది యిదివరకే స్థాపించియుండి నవీన యంత్రములతో ... పారిశ్రామిక శాఖయొక్క ఇండస్ట్రియల్ ఇంజనీరింగువారి సలహాతో ... మెలుపరిచెను. దక్కన్ మార్బుల్ అండ్ మైనింగు కంపెనీకి రూ ౨౫౦౦౦ లు అప్పు ఇయబడెను ... విలువగల వాట ... కొనబడెను ... స్టాండర్డ్ ... బడుచున్నవి.

కొన్ని స్థానిక పరిశ్రమలకు సుంకముల మాఫీవల్ల చాలా అనుకూలమయ్యెను. వాణిజ్య పారిశ్రామిక శాఖవారు కావలసినవారికి ఉచితముగానే సకాలములో సలహానిచ్చుచున్నారు.

స్నేహలతా కవితాసమితి

కొల్లాపురము

వి. సూర్యనారాయణశాస్త్రి

నేటివరకును కొల్లాపురము (జటప్రోలు సంస్థానము)నకు బోవుట కలుగలేదని. నేను వెంకటగిరి సంస్థానమునకుం జెందినవాడ నగుట నీసంస్థానముం జూడవలయునను కోర్కె చాలకాలముగ నుండెను. అయ్యది నేటికి ప్రాప్తించుటయే కాక యింక నెన్నియో యానందములు నా సందర్శనముం జిరస్మరణీయముగం జేసివైచినవి.

అందొకటి పై సమితి పరిచయము-కాదు పై సమితిలోని సంఘసభ్యులతో యొక్కముచ్చటయే. నేను దైహికముగ నందు సభ్యత్వము నభ్యర్థించిన దిపుడే యయినను నవలి ముఖ్యపాత్రల జీవితమున కొంతకొంత బాధ్యత లేకపోలేదని సగర్వముగ జెప్పికొనగలుగుట కెంతయు సంతసించుచున్నాను.

ఈ సంఘస్థాపనమున కధ్యక్షులు బ్ర. వే. వాజపేయాజుల రామసుబ్బారాయుడు బి. ఏ. ఎల్. టి. వీరు నాకు సతీర్థ్యులును మిత్రులు నయిన బ్ర. వే. వాజపేయాజుల వెంకటదాసరాయుడు కవిగారి కన్నగారు. ప్రస్తుతము కొల్లాపుర సంస్థానము మాధ్యమిక పాఠశాలా ప్రధానాధ్యాపకులును సంస్థాన విద్యాధికారియు నైయున్నారు వీరాంగ్లాంధ్ర సంస్కృత పాలీభాషలయందు ప్రగల్భమయిన పాండితి గలవారు ఆంధ్రమందు దసగ్గళ్మయిన కవిత చెప్పగలవారు వీరు విద్యాప్రియులు, సరసులు సమగ్ర స్నేహపాత్రులునై యున్నారు.

ఉపాధ్యక్షపదవి నలంకరించుచున్నవారు శ్రీమతి చెప్రోలు సరస్వతీదేవి. ఈమను ఆంధ్రమారాంగ్ల విదుషీమణి. మిర్జాపురం మొస్సేటునకు నిర్వాహకురాలు అధ్యక్షోపాధ్యక్షులు లిరువురును బహు గ్రంథ రచయితలనుట సుప్రసిద్ధులు.

కార్యనిర్వాహకులు కృష్ణకుమారమిత్రులు పాఠకలోకమునకు బరిచితులయిన యువకులు. ఆంధ్రవిద్యాభిమానులు. కళోపాసకులు. ఆధునిక కవిశ్రేష్ఠులు. వీరు సంపత్కుమారాచారి, రామకృష్ణారావుగారలండి గురుత్వభాగ్యము వారికు లభింపజేసినవారే. అందున చిరంజీవులు, యశస్కాములు

కార్యదర్శి చి: లక్ష్మీనారాయణ బి. ఏ. ఎల్. టి. నా పెదతండ్రి మనుమడు ఆంధ్రభాషా సేవాశాలుడు.

ఈసమితికి జటప్రోలు సంస్థానాధీశ్వరీమతి [illegible] మిర్జాపురం, వుయ్యూరు కవిశేఖరీపుగం జమీందారిణీ రత్నములు మొదలయినవారు మహారాజపోషకత్వము వహించుచున్నారు. పెక్కుమంది నిరుద్యోగియులు రాజపోషకత్వము నొసంగుచున్నారు.

పలువురు భాషాసేవకోత్సాహులు సభ్యులుగ నున్నారు సభ్యత్వమునకు రుసుము సంవత్సరమున కొక రూపాయమాత్రము. ఈసంఘము స్థాపితమయిన పదివేండ్లు గావచ్చినది. ఇయ్యది ఆంధ్రభాషాభివృద్ధియు, సద్వ్యాప్తియు నాదర్శముగా పెట్టుకొని పనిచేయుచు [illegible] సభ్యులలో [illegible] ఒకొకటిమాదిరి [illegible] గ్రంథములలో (నవలలో, నాటకములో, ఖండకావ్యములలో, ప్రబంధములలో, చరిత్రలో, వ్రాయుదురు. వీనిపన్నెండుయుకేర్చి, నేటిపర్యంతము వ్రాసికొనుచున్న లిఖితమాసపత్రిక (R. d Le ır Magazine)గా సచిత్రముగా ప్రకటింతురు. ఈ లిఖితపత్రికకు చిత్రలేఖకులు కృష్ణకుమార మిత్రులలో నొకరయిన రామకృష్ణారావు (ఉభయులు సహోదరులు) వీరిని చిత్రకారోత్తమయ గురుముఖమున నభ్యసించినదిగాక స్వప్రయత్న ఫలితముగ నలవడినది. మాసపత్రికలయందలి చిత్రములు సజీవములుగను ఆశాదోత్తేజకములుగను గన్పించుచున్నది. సభ్యులు తమలో రాము స్నేహమును భాషాసేవకతను పెంపుకొనుటకుగాను దరువుత్తర ప్రత్యుత్తరములు వ్రాసుకొనుచుందురు. ఈయుత్తరములు వ్యక్తపరిధులుగాక యేదేనొకవిషయమును గూర్చిన భావప్రకటనలుగా నుండును. ఇయ్యదియే వ్యాసపదము దాల్చును.

ఈ కవితాసంఘమును కవిపంచానన కవిసార్వభౌమ, అవధాన సరస్వతీ మొదలగు పెద్దల యాశీర్వచనముల పొందియున్నది. కవిశేఖరాదుల సమ్మతి నొందినది. మన నిజాంరాష్ట్రమున నీసమితివలె లోపమును దీర్చుటకియ్యది మొదటిదై యనును నిదేశమునందుకంటె నితరత్ర బాగుగ నెలుగబడియుండుట దేశమున భాషావధూటి యెడల గల నిరాదరణమే ముఖ్యకారణమని నాయూహ.

ఈసంఘమువారు పెద్దవియు, చిన్నవియు గలసి ౩౦ పొత్తముల ప్రకటించినారు. అయ్యవి పెక్కుర చేమెచ్చుకొనబడి [illegible] రాజములంపు బరిశ్రస్తముగా విమర్శింపబడినవి. అందెన్నదగిన శతకములు—జానకీపతి ఆరోగ్యో వెంకటేశ్వర, రాజరాజేశ్వరీ ఆరోగ్యమాధవ, పతివ్రతా, రాఘవ, శ్రీస్వామి. మాస్యదర్శ శతకములు ఒక్కనగిత్ర—శ్రీ. రాజా సురభి లక్ష్మారాయ నింహం బహద్దరువారి జీవితము.

నైతికములేవు— భారతనీతులు, లక్ష్మీశారదా సుభాషితము, ఆత్మోపదేశము రామామృతము, శివతారావళి, ధ్రువచరిత్రము, కవిత్వము దారిద్ర్యము. ఇతరములయినవి—సరస్వతీ రామాయణ ప్రశంస, కృష్ణభారత ప్రాశస్త్యము, గురుకట్నము, సురభి లక్ష్మారాయ స్మృతి, వైజయంతి.

ఈసంఘమువారు చేయదగినపని యెంతయు గలదు. ఈప్రాంతమునగల చారిత్రికచిహ్నముల సంపాదించి చరిత్రకెక్కుట సమితికనుమములలో నిజాతి ప్రమాణ మొక్కటియు గన్పించు కావున నీలోపము శీఘ్రముగ బూర్తియగునుగాక. ప్రస్తుతము సంఘము నెలకొల్పుచున్న సమస్యల గొన్నింటిని గైకొని వాఙ్మయమున నాటకరూపమున జొన్నుట భావిభాషా చరిత్ర స్మృతియను ప్రస్తుత సమితి న్యూనతను మసంపాదనయును బొసగును.

ఈ స్నేహలతా కవితాసమితి భాషాకోవిదుల స్నేహపాత్రమై యితోధిక సేవల నెంతయు జేయగలుగ జిరస్థాయియై వర్ధిలుగాక.

సంతోషం సగంబలం

౧

"అతివాండ్లకు రహస్యం దాచటం చేతగాదనుకుంటా?"
"మా అభిప్రాయం చేతవలను. నేను సంసారం పెట్టినాపట్నుండి ఈపది సంవత్సరాలలో ఆమెకు పెళ్ళెం ఎందుకు కావలెనో నాకు ఇదివరకూ ఎన్నడూ చెప్పలేదు."

౨

ఒక అడవిలో నుంచి ప్రయాణం చేస్తూవుండగా పోలీసు కట్టి బండిని దొంగలాపి డబ్బు ఇచ్చివేయమని భయపెట్టిరి పోలీసు పెట్టె తెరచి మూడువందల రూపాయలు మున్సిపల్ ఆ రూపాయలు తన జేబులో వేసికొనెను.

"ఇదేమిటయ్యా" అని దొంగలడిగిరి.

"రొఖ్ఖమంతే దానికి నాకు నూటికి పదిరూపాయల కమీషన్ ఇవ్వడం బాధ్యం కాదా" అని పోలీసు పెట్టిపలికెను.

౩

ముసల్లిగు నలుగురు మిత్రులు గంజాయి సేవిస్తూ తత్వ విచారం చేస్తూవుండిరి.

"ప్రపంచ ఎట్లా నిర్మాణం అయిందో నాకు వేద ప్రమాణమే మూలాధారం" అని బావాజీ అనెను.

ఈ విషయం వైద్యశాస్త్ర సంబంధమును నిరాకరించుటను నేను సమ్మతించను ఏమంటే పిగవానియొక్క వెన్నెముక మంచే ఆడది పుట్టింది" అని డాక్టరు వాదించెను.

"అంతా అల్లకల్లోలముగానున్న స్థితిని క్రమానికి తెచ్చిన నాపూర్వ ప్రతినిధుల సహాయమును మీరు మరిచిపోయినారు" అని ప్రత్నల శాస్త్రజ్ఞుడు పలికెను.

"అవునవును అయితే అల్లకల్లోలమును కలిగించినదంతా మాకు ధర్మవాదములు సమర్పించ వలసియున్నది" అని రాజకీయ వాదివ్యాఖ్యానము చేసెను.

౪

మగడు.— "ఈ పాడు జంఝాటం చూస్తే నాకు కోపం తగ్గట్లులేదు"

పెండ్లాము.—"నిజమేనండి దాన్ని బయటికి తీసికొనిపోయి కర్రతో మీ కోపం తీరేవరకు బాదండి"

౫

ఓయీ! మంచివాడా! ఇదిగో ప్ప విశ్వవిద్యాలయమును చెప్పెడి ప్రపంచము నందంత టూమాసు పెంగినది దీన్నివిడిచినప్పుడు ఇదినీకు కలిగించిన జానానికి పిప్పుగర్వాచవమ్ము, నాగాయాలోచింపుమో. యుక్తునను అవసరమగు అన్ని సాక ర్యాలు ఇచ్చుట కలిగింపబడ్డవి ప్రపంచములో ప్రసిద్ధికెక్కిన మహాపండితుల ఘనమైన తత్వాలన్ని చెప్పుకొనటంలో నిదా ఇక సంవత్సరాలు లాగకను గా గడపబడినది ఇప్పుడు నిక్కచిగల వృష్టిని అవలంబించు సమయాలొచ్చిన ప్రపంచం ఎదిక్కు ఆశావృక్షంలతో వీక్షించు మన్నన నిప్పుయునిన తలచుకొన్నావు"

"ఈ సంగతేదో చెప్పుతానండి"

౬

"నాత్మజీవులకండి ఎట్లా తెల్సుకొంటావు?"
"మొట్టమొదలు సిల్లను కొనబెడతా"
"అవున తరువాత?"
"వాటిని వదబోస్తా"
"సరే,"
"తరువాత సారాయి తాగుతా"

౭

కొంకుబోటు గారి కుమారుడు ధీనుబలవిరుదాంతర నేర దీక్షితులు తన పెండ్లము తో తగవులాడుకొనెను తనదేహరక్ష నాకను మంచముక్రింద దూరెను చీపురుకట్ట హస్తమందు ధరించి మంచము క్రింద ఆమె లబడి యుండగా దీక్షితులు మంచము క్రింద నుండి గంభీరంగా యిట్లుపలికెను

"నన్ను కొట్టగలవు, తిట్టగలవు. కానీ నాపౌరుషాన్ని చంపలేవు నేను బయటికిరాను"

౮

"ఈ మోటారుకారు విరిగిపోయి కొన్నాళ్ళకు పీకయిపోయినా గరిగిపోయినా కనబడకపోయినా ఇక్కడే ఉన్నది పోలేదు నాయిగ్గా జాపకమున్నదా?"

౯

"అవునండి. ఇప్పుడేమయినది?"
"సరే. మురికటి రాడ్లు వాటిని, పొడి చేసి ఒకటి తాగుతాను."

౯

డాక్టరు.— నేను చెప్పినట్లుగా మీ భార్యకు కదిలింపాలి నిద్రలేక రాత్రి తెరచియుంచినారా?

రోగి.— మహారాజా! డాక్టరుగారూ! మరి మాకది ఒక్క చేతికిటకీ ఉన్నదండి. అందుచేత పెందుపాళ్ల తెరచినానండి."

౧౦

కర్త.— "అయ్యా! నేను కొన్న తపాలాపు ప్రాసి, అకట్ట మీ అంగీకారము కొరకు మీ ఆఫీసులో ఇచ్చి పోయాను వాటిని చదివినారా?"

సంపాదకుడు.— "అవును చదివినాను. బాగా చదివినాను."

ఆదిరాజు-వీరభద్రరావు

ఇప్పుడే వెలువడినది! త్వరపడుడు!

శిశురక్షణ

కొలది ప్రతులు మాత్రమే యున్నవి.

ద్వితీయాంధ్ర మహిళా మహాసభాధ్యక్షురాలగు టి. వరలక్ష్మమ్మగారిచే రచింపబడినది. బిడ్డలనుగనిన ప్రతి తల్లియును తండ్రియును పఠింపదగిన గ్రంథము. వెలస్వల్పము. ౧౦౭ పేజీలకు ౦—౧౨—౦ మాత్రమే.

వెంటనే ఆర్డరు పంపుడు.

గోలకొండపత్రికా కార్యాలయము
తూప్రబజారు హైదరాబాదు

ది సెంట్రిల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము	రూ 3,3౬,౦౦,౦౦౦
వసూలయిన	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు,	౭౦ ౦౦,౦౦౦

బీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతతగ్గ మొత్తపుప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦ల విలువగల పాలసీలను క్రమముగా యివ్వగలము

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కష్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుంచిన డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రిల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు.

రెసిడెన్సీరోడ్డు, హైదరాబాదు (దక్కన్) జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కన్)

ది

స్టార్ ఆఫ్ యిండియా

ఐ & జి అష్యూరెన్సు

కంపెనీ లిమిటెడ్

మదరాసు

నైజాంరాష్ట్రపు బ్రాంచి

హాస్మకొండ దక్కను

స్టార్ పాలిసీ లాభములు

1 పాలిసలు హామీనామాములో నివ్వబడును
2 పాలిసీలు రద్దుకానేరవు
3 శాశ్వత అశక్తత జెందినచో బీమా మొత్తమును పొందుట
4 అకస్మిక ప్రమాద మరణము వలన రెండింతల లాభము
5 తక్కువ ప్రీమియములు
6 అపాయకాల విస్తరణ

ఆకర్షణీయము లగు పద్ధతుల వివరములకు వ్రాయుడు

ఏజంట్లు కావలెను

సంజీవన్ మిక్శ్చరు

కలరా, అజీర్ణము, యింకను అన్ని కడుపునొప్పులు—వీటనివిత్వరకు మందు వెల సీసాఒకటికి ౧౨ అణాలు ధరల జాబితాకును, ఇంకావివరములకును క్రింది అడ్రసుకు వ్రాయుడు —

బికా కలియాంజి అండుకో,
షేక్ మెమన్ స్ట్రీటు, బొంబాయి 2

కెమిస్టులందరి షాపులలోదొరకును.

ఏజెంటు —
యుక్ జాధా రాక్
స్టేషన్‌రోడ్డు, సికింద్రాబాదు

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలోకెల్ల శ్రేష్ఠము

ఈమాత్రలు

అజీర్ణరోగములను పోగొట్టును
నరములకు శక్తినిచ్చును
జ్ఞాపకశక్తికి చురుకుదనము నిచ్చును
రక్తమును శుద్ధిజేసి వృద్ధిజేయును
బలమును వృద్ధిజేయును
ప్రాణమునకు నూతనోత్తేజము నిచ్చును
ఇంకను అనేక లాభములు గలవి

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా ఇచ్చు లావుక్కులు మీకు తెలుపుచుండెడి పంపగలచిన్న పుస్తకమును

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహఫార్మసీ,
26 బ్రాడ్వే మద్రాసు.

శ్రీకృష్ణా సోపు ఫ్యాక్టరి

నిజాం సబ్బు

నిజాంసబ్బు పైనవ్రాసిన ఫ్యాక్టరీలో స్వదేశీయులచే తయారగుచున్నది ఈసబ్బు వస్త్రములు, పట్టు వస్త్రములు ఒళ్లునొందలగువాటికివాడిన మురికినిశుభ్రపరచి మంచి సువాసన నిచ్చును శరీరమునకు రాచినయెడల రోమకూపములలోనుండు మురికినితీసి శరీరమునకు కాంతినిచ్చి సౌందర్యము నిచ్చును ఈసబ్బు ప్రతిగృహమందు నుండదగినది సుప్రసిద్ధమైన మా నిజాం సబ్బు నిజాంరాష్ట్రమందును, బరారు దేశమందును చాలా వాడబడుచున్నది మా ఫ్యాక్టరీలో తయారగుసబ్బు బీదసాదల సౌకర్యముకొరకు సరసమైన ధరలకు అమ్మబడుచున్నది నిజాం సబ్బులో ఎవ్విధమైన క్రొవ్వును చేరలేదు మతవిరుద్ధమైన క్రొవ్వుగాని మరియే యితర పదార్థముగాని యిందులో చేరియున్నదని ఋజువు చేసినవారికి రూ॥ ౨౦౦౦ బహుమాన మివ్వబడును దీనివెల డబ్బా ౧కి ౧-౨ అణాలు

మేనేజింగ్ ఏజంట్, **షేక్ చాంద్**

ప్రొప్రైయిటర్సు

కాలేరు క్రిష్ణయ్యా అండ్ బ్రదర్స్

మహంకాళి గుడివీధి, సికింద్రాబాదు దక్కన్

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములను స్టార్ ఆఫ్ ఇండియా పెన్సిళ్లను ప్రింటింగుఇంకులను మావద్దనెల్లప్పుడు స్టాకులో నుంచును వ్యాపారస్థులకు మా పుస్తకములపై వారిపేర్లు అచ్చొత్తించి యిచ్చెదము పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డర్లను జాగ్రత్తగా విచారించెదము ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులోజరుపవలెను

ది దక్కన్ కమర్షియల్ అండుకో
మద్రాసు పెన్సిళ్లకు ఏజంట్లు
గౌలిగూడ హైదరాబాదు

హాలీ కల్దారు మారకము జంత్రీ

హాలీ సిక్కాను కల్దారులకు హాలీలు మారకము ౧౬ అణాలనుండి ౨౦ రూపాయిల వరకు లెక్కలు చేసి ఉన్నదని వ్యాపారులకు చాల ఉపయుక్తమైనది

వెల ౨ అణాలు మాత్రము

గోలకొండ పత్రికాఫీసు హైదరాబాదు

కామినియానూనె



ప్రపంచమందు ప్రసిద్ధమైన వెంట్రుకలనూనె. దీనివలన వెంట్రుకలు బాగుగా పెరుగును. చుండ్రు పరిశుభ్రమగును. చుండు మాయమగును. శిరస్సునకు వెంట్రుకలవృద్ధిచే నలంకారమిచ్చును మెదడుకు చలువనిచ్చును మనోహరమైన సువాసన నిచ్చును.

టపా ఖర్చులు ప్రత్యేకము — పెట్టె ౧ కి వెల ౧-౦-౦ / పెట్టెలు 3 కి వెల ౨-౧౦-౦

సుగంధముల రాజు

ఓటో దిల్బహార్ రిజిస్టరుడు



ప్రాగ్దేశములందలి జనులకిది చాలప్రియమైన సువాసనగల అత్తరు. దీనివాసన మనోహరముగనుండును. చాలకాలమువరకు వాసనపట్టుకొని యుండును. నీచేతిరుమాలుపై కొన్ని చుక్కలను వేసికొనిన అనేకదినములవరకు నీవు దాని సువాసనకు ఆనందింపగలవు ఈదినమే ఒకసీసా తీసికొని పరీక్షింపుడు.

వీ పీ ఖర్చులు ప్రత్యేకము — పావుఔన్సు వెల ౧-౮-౦ / ౧ డ్రాము వెల ౦-౨-౦

సోలు ఏజెంట్లు — ఆంగ్లో ఇండియన్ డ్రగ్గు అండ్ కెమికల్ కంపెనీ
285 జుమ్మామసీదు
పోస్టుబాక్సు 2082 బొంబాయి

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీ వ్యవహారమునందు లాభము పొందుడు ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారముచేయుచున్నది ప్రకటనరేట్ల వివరములకు — మేనేజరు గోలకొండపత్రిక, హైదరాబాద అని వ్రాయుడు.

కోలు, ఖుబూలియతులు

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలమగునట్లు మంచి వస్తువులు చేర్చి, అందమగు కాగిదముపై ముద్రించబడినవి. ౧౦౦ కి రు ౨ లు. టపాఖర్చులు ప్రత్యేకము

ప్రామిసరీనోట్లు

ఒలిష్టమగు కాగితమున ముద్రించబడినవి.
౧౦౦ కి రు ౨ లు టపా ఖర్చులువేరు

మరిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధముచేయబడును.

రశీదు ఫారములు, చెక్కు ఫారములు దరఖాస్తుఫారములు, టికటు బుక్కులు, ఆహ్వానపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును

గోలకొండ ముద్రాక్షరశాల
తూపుబజారు, హైదరాబాదు

శ్రీలక్ష్మి పండ్లపొడి

పండ్లను శుభ్రము చేయుటయేగాక పండ్లనొప్పులు చిగుళ్ల వాపులు నోటియందుండు దుర్వాసన వగైరా అన్ని నోటివ్యాధులు పోగొట్టును ఒకసారి వాడిచూడుడు వ్యాపారస్థులకు వేరేవెలకు ఇవ్వబడును ఇందులో ఉప్పరకము తీపరకము అని రెండు రకాలున్నవి పొట్లం ౦-౧-౦ పౌను ౧౧-౧౨-౦
పి యల్ నారాయణ అండుకో సోల్ ఏజంటు
శ్రీ లక్ష్మీ టూతుపౌడరు అండు కమిషను ఏజంట్సు
ముర్లీధర్ బాగ్ తూపుబజారు హైదరాబాదు దక్కన్

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన
బలహీనతను
పోగొట్టును
బిడ్డలకు బలము నిచ్చి
సౌఖ్యము గలిగించును.

ఒకబుడ్డి వెల ౧ రూపాయి
పోస్టుఖర్చులు ... అణాలు
ఎల్లచోటులందును దొరకును

K T DONGRE & Co
GIRGAUM, BOMBAY

REG. No. ℞ 45

ముఖ్య గమనింపు
అమృతాంజనము డిపో వారి

తామర మందు

ఇదివరలో
విలియం అండ్ కంపెనీవారి
రాజావాణి" ఘనగల తామరమందుగా యింతవరకు అదేమాదిరి మందు తయారుచేసి పోసగించుట ...
కొలది వెలలకుండే పై లేబిలు గుర్తులు యూనిగా నీ మార్చబడి
శ్రీనాము గల "సూర్యోదయము."
అమృతాంజనం డిపో
అని యుండవలెను కాన యెల్లరును యీ విషయము ముఖ్యముగా గమనించి గోరదము గుర్తుల మార్పువలన మోసమునకు లోనుకాకుండవలెనని హెచ్చరిక చేయుచున్నాము.

బొంబాయి — అమృతాంజనం డిపో. — మదరాసు

Reg No M. 2185

Printed and published by G Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K Balkrishna Reddy